| | |
|---|---|
| **Date:** 2.2.2022 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** What are corporates saying on the Union Budget? | |

# కార్పొరేట్లు ఏమంటున్నారు?

## గర్వంగా ఉంది



ఆత్మనిర్భర్ భారత్‌కు విశ్వాసంతో అడుగులు. పన్ను చెల్లింపుదార్లు, ఎంత్రప్రెన్యూర్లు, ఇన్వెస్టర్లపై నమ్మకం. 25 ఏళ్ల లక్ష్యంతో డిజిటల్, సమగ్ర భారత్ నిర్మాణం. భారతీయుడినైనందుకు గర్వంగా ఉంది.

– ఉదయ్ కోటక్ కోటక్ మహింద్రా బ్యాంక్

## వృద్ధికి ఊతమిచ్చే బడ్జెట్



కేంద్ర బడ్జెట్ వృద్ధికి ఊతమిచ్చేదిగా ఉంది. ఆర్థిక వ్యవస్థలో మౌలిక సంపద, స్వచ్ఛ ఇంధన సంపద సృష్టిపై కేంద్రం దృష్టిసారించింది. ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్‌లో పరోక్ష వ్యయాలను తగ్గించేందుకు సప్లయర్లకు ఇన్సూరర్లు ష్యూరిటీ బాండ్లు జారీ చేసే అవకాశం ఉంటుంది.

– బజాజ్ అలియెంజ్ తపన్ సింఘాల్

## సమతుల్య బడ్జెట్



రికవరీకి అవసరమైన సమతుల్య బడ్జెట్ ఇది. వృద్ధి బాటలో నడిచేందుకు మూలధన వ్యయాల కేటాయింపులు వ్యూహాత్మకంగా ఉన్నాయి. అధిక ప్రజాధన వ్యయాల కారణంగా పెట్టుబడులు పెరుగుతాయి.

– అభీక్ బారువా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్

## సుస్థిరాభివృద్ధి బడ్జెట్



సుస్థిరాభివృద్ధి నాలుగు స్థంభాలపై కేంద్ర బడ్జెట్ 2022 తొలిసారి దృష్టిసారించింది. ఈ పరిణామం కీలకమైన మైలురాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నా. రూ.60 వేల కోట్ల కేటాయింపులతో 3.8 కోట్ల కుటుంబాలకు ట్యాప్ వాటర్, పీఎల్ఐ వంటి ప్రకటనలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరువ చేస్తాయి.

– మసూద్ మాలిక్, రామ్కీ ఎన్విరో

## కుటుంబాలకు నిరాశ

కుటుంబాల కోణంలో ఇది నిరాశాజనక బడ్జెట్. కరోనా నేపథ్యంలో కుటుంబాల ఖర్చులు పెరిగాయి. బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగాల వృద్ధి అవకాశాలు పెరిగేందుకు ఊతం. అర్బన్, రూరల్ మౌలిక సదుపాయాలతో రవాణారంగం రూపురేఖలు మారతా యి. ఎడ్యుకేషన్ రంగానికి డిజిటల్ తోడ్పాటు.

– ఇసాక్ కోఫౌండర్ అనిల్ సూద్

## ప్రాధాన్యతలపై బడ్జెట్ ఫోకస్



మౌలిక వసతులు, ఉత్పత్తి పెంపు, అవకాశాలు, పర్యావరణ మార్పులు వంటి ప్రాధాన్య అంశాలపై బడ్జెట్ దృష్టిపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో గొప్ప ప్రసానుకూల మార్పులు ఉంటాయి. 100 ఏళ్ల స్వాతంత్ర్య పండుగ నాటికి వృద్ధి రేటు 9.2 శాతంగా ఉంటుంది. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఇదే ఎక్కువవ్వడం ఖాయం.

– మ్యాక్స్ లైఫ్ సీఈవో ప్రశాంత్ త్రిపాఠీ